# అతి గొప్ప జీవితం

## యేసు జీవితం, మరణం మరియు పునరుత్థానం

పిల్లలకు బోధించేవారు J1b పాఠాన్ని తప్పక చదవాలి

**ప్రార్థన :** పరలోకమందున్న మా తండ్రీ, యేసు ఈ భూమి మీద జీవించిన అద్భుతమైన జీవితం గూర్చి ఈ నీ మంద మరియు నేను నేర్చుకోవడానికి తద్వారా ఆయన మా కొరకు చేసిన దానంతటిని బట్టి మేము నీకు కృతజ్ఞత చెల్లించడానికి సహాయం చేయి.

**1. అతి గొప్ప జీవితం గూర్చి బోధించడానికి మీ మనసును, హృదయాన్ని సిద్ధపర్చుకొండి.**

వారు తిరిగి ఇతరులకు చెప్పగలిగేలా మీ మందకు యేసు ప్రభువును గూర్చిన శుభవార్తను బోధించండి.

యేసు ఈ లోకానికి రాకముందు, పాతనిబంధన కాలపు ప్రవక్తలు, యూదులు, మెస్సయ్యా లేదా క్రీస్తు అని పిలిచేవానిని గూర్చి 300 కన్నా ఎక్కువ ప్రవచనాలను పలికారు.

ఈ లోకానికి వస్తాడని వాగ్దానం చేయబడిన మెస్సయ్యా (క్రీస్తు)ను గూర్చి ఈ క్రింద పేర్కొనబడిన ఏడుగురు ప్రవక్తలు ఏమని ప్రవచించారు.

a) అబ్రాహాము (ఆదికాండం 22:18)

b) మోషే (ద్వితీయోపదేశకాండం 18:18–19)

c) యెషయా (యెషయా 53:7–8)

d) దావీదు (కీర్తన 2:7)

e) దావీదు (కీర్తన 16:8–11)

f) నాతాను (2 సమూ. 7:16)

g) బాప్తీస్మమిచ్చు యోహాను (లూకా 3:15–17)

మెస్సయా ఈ లోకానికి వచ్చినప్పుడు ఎంతో మంది ప్రత్యక్ష సాక్షులు ఆయనను ఆయన కార్యలను, చూశారు, ఆయన చెప్పినదంతా విన్నారు. వారిలో కొందరు ఆ విషయాలను క్రొత్త నిబంధన అనే పుస్తకాలలో వ్రాశారు. యేసు శిష్యులు ఆయనను గూర్చి ఏడు ప్రాముఖ్యమైన విషయాలు చెప్పారు.

a) యేసు ఈ లోకంలో ఉన్నప్పుడు, ఆయన ప్రజల కొరకు చేసిన వాటిని బట్టి తానెవరో తెలియపర్చుకొన్నాడు. క్రింది వాక్యభాగాలలో యేసు ఏయే కార్యాలు చేశాడో కనుక్కోండి.

- గుడ్డివారి కొరకు (మత్తయి 9:27–31)
- అపవిత్రాత్మపట్టిన వాని కొరకు (మత్తయి 9:32–33)
- మరణించిన చిన్న బిడ్డ కొరకు (లూకా 8:49–55)



b) దేవుని పరిశుద్ధతను గూర్చి మరియు మనం విశ్వాసాన్ని ఏ విధంగా కలిగి ఉండాలో పవిత్రమైన సంతోషకరమైన జీవితాన్ని ఏ విధంగా జీవించాలో యేసు ప్రజలకు బోధించాడు. సులభంగా అర్థమయ్యే చిన్నచిన్న ఉపమానాల సహాయంతో ఆయన బోధించాడు. ఉదా : విత్తువాని ఉపమానం. క్రింది వాక్య భాగాలలోని ముఖ్యవిషయాలు కనుగొనండి.

- దేవుడు ఆశీర్వదించే ప్రజలు (మత్తయి 5:1–16)

- యేసును వెంబడించేవారు జీవించవల్సిన జీవిత విధానం (యోహాను 14:1–17)
- ఈ లోకం యొక్క భవిష్యత్తు (మత్తయి.... 21:31)

c) యేసు శత్రువులు సిలువ మ్రానుకు ఆయనను మేకులతో కొట్టి వ్రేలాడదీసినప్పుడు ఆయన మరణించాడు. ఈ వాక్యభాగాలలో, దానికి సంబంధించిన విషయాలు కనగొనండి.

- యేసును చంపాలని ఎవరనుకొన్నారు? (లూకా 23:12–21)
- యేసు ఏ విధంగా మరణశిక్షననుభవించాడు? (లూకా 23:32–34)
- యేసు ఏ విధంగా మరణించాడు. (లూకా 23:44–53)

d) మూడు దినముల తర్వాత దేవుడు యేసును సజీవునిగా లేపాడు.

- యేసు తాను మరణించక ముందు చెప్పినట్టుగా (మార్కు 9:31–32)
- పరలోకపు దేవదూతలు చెప్పినట్టుగా (మత్తయి 28:1–10)
- యేసు పునరుత్థానుడై తిరిగి లేచిన తర్వాత వివరించినట్టుగా (ప్రకటన 1:17–18)

e) యేసును ఎరిగిన అనేక మందికి ఆయన కనబడ్డాడు. మరియు వారు ఆయనకు సాక్షులయ్యారు. ఆ విషయాలను క్రింది వాక్యభాగాలలో కనుగొనండి.

- తాను జీవించి ఉన్నట్టు యేసు ఏ విధంగా ఋజువు చేసుకొన్నాడు? (లూకా 24:36–43)
- యేసు దేనిని గూర్చి మాట్లాడాడు? (అపొ॥కార్య 1:1–3)
- ఆయన ఎవరికి కనబడ్డాడు? (1 కొరింథి 15:3–8)

f) తన వైపు తిరిగిన వారందరిని క్షమిస్తానని యేసు వాగ్దానం చేశాడు. పునరుత్థానుడైన క్రీస్తు చెప్పిన విషయాలను క్రింది వాక్యభాగాలలో కనగొనండి.

- క్షమాపణను గూర్చి (లూకా 24:44–48)
- దేవుని పరిశుద్ధాత్మను గూర్చి (అపొ॥కా॥ 1:4–8)
- యేసు శిష్యులుగా ఏ విధంగా మారవచ్చనే దానిని గూర్చి (మత్తయి 28:16–20)

g) దేవుడు యేసును పరలోకంలోనికి తీసుకొనిపోయాడు. క్రింది వ్యాభాగాలు పరిశీలించండి.

- యేసు శిష్యులకు దేవదూతలు ఏం చెప్పాడు? (అ॥కా॥ 1:9–11)
- యేసు తన శత్రువులకు (తనను సిలువ వేసిన వారికి) ఏం చెప్పాడు. (మార్కు 14:60–62)
- ఇతరులకు పరిచర్యచేసే వారితో యేసు ఏం చెప్పాడు? (మత్తయి 25:31–34)

**2. తోటివారితో కలిసి రాబోయే వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి.**

- ఒకవేళ మీ సంస్కృతిలో చిత్రలేఖనానికి తగిన చోటుంటే యేసును గూర్చిన ఏడు సత్యాలను చూపగలిగే పటాలను చిత్రించండి. లేదా గీయండి. యేసును గూర్చిన ప్రాముఖ్యమైన విషయాలు కంఠత చెప్పడం అభ్యాసం చేయండి. తర్వాత ఇంటింటికి వెళ్ళి వాటిని వివరించండి. పటాలను చూపిస్తూ కథ చెప్పండి.
- మీ సంస్కృతి సంప్రదాయాలకు సరిపోయే విధంగా పటాలు, పాటలు, పద్యాలు ఉపయోగిస్తూ యేసు కథను ఏ విధంగా బోధించాలో తెలిపే ఒక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించుకొండి.

**3. మీ తోటి పనివారితో కలిసి ఆరాధన కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రస్తుత అవసరాలను మరియు మీ ప్రాంతపు ఆచారాలను, అలవాట్లను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాన్ని తయారు చేయండి.

మొదటి భాగంలో మీరు చదివిన యేసు జీవితంలోని ఏదైనా ఒక సంఘటననుగాని లేక కొన్ని సంఘటనలను గానీ నాటిక రూపంలో ప్రదర్శించండి వాటిని గూర్చి ప్రశ్నలడగండి. అందరూ వారికి తెలిసిన జవాబులు చెప్పిన తర్వాత, వారు చెప్ప లేకపోయిన వాటికి మాత్రమే మీరు జవాబులు చెప్పండి.

- యేసును గూర్చి ప్రవక్తలేమని ప్రవచించారు?
- ప్రజల కొరకు యేసు ఏమి చేశాడు?
- యేసు ప్రపంచ భవిష్యత్తును గూర్చి మరియు ఈ లోకంలో మనం జీవించవల్సిన జీవిత విధానం గూర్చి ఏమి బోధించాడు?
- యేసు ఏ విధంగా మరణించాడు? మరియు మరణం నుండి ఏ విధంగా తిరిగి లేచాడు?
- మరణాన్ని జయించి తిరిగి లేచిన తర్వాత యేసు ఎవరికి కనిపించాడు?
- పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది తన్నువెంబడించే విశ్వాసులకు ఏమి చేస్తానని పునరుత్థానుడైన క్రీస్తు వాగ్దానం చేశాడు?
- చివరగా యేసు ఈ లోకాన్ని ఎలా వదిలి వెళ్ళాడు?

పిల్లలు తాము తయారు చేసుకొన్న నాటిక(ల)ను పద్యాలను పాటలను ప్రదర్శించడానికి ప్రశ్నలు అడగడానికి అవకాశమివ్వండి.

**ప్రభురాత్రి భోజనం** గూర్చి వివరించడానికి హెబ్రీ 7:7–12 చదవండి. యేసు తన తండ్రి సన్నిధిలోకి పాత నిబంధన కాలంలోని ప్రధాన యాజకుడు జంతురక్తంతో అతి పరిశుద్ధ స్థలంలోకి ప్రవేశించినట్టుగా ప్రవేశించేలేదుగాని, తన స్వంత రక్తంతో ప్రవేశించాడని వివరించండి. మొదటి భాగంలో మీరు చదివిన వాక్యభాగాల నుండి ఆయన సిలువ మరణం మరియు రెండవ రాకడను తెలిపే వాక్యభాగాలను చదివి వినిపించండి.

అందరూ కలిసి **హెబ్రీ 1:1–2** కంఠస్థం చేయండి.

అందరు చిన్నచిన్న గుంపులుగా విడిపోయి ఒకరికొరకొకరు ప్రార్థించండి. యేసు కథ అందరి కుటుంబాలకు మరియు దగ్గరలోగానీ దూరంలోగానీ ఉన్న వేరువేరు తెగల కుటుంబాలకు కూడ చేరేలా చేయమని దేవున్ని ప్రార్థించండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net